# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్

ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 19 మే, 2026 | పేజీలు :08


## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీక రించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన పడాల పద్మ రెండవ కూతురు కళ్యాణ లక్ష్మి దరఖాస్తు తీసుకునేందుకు ఆధార్ నెంబర్ తీసుకోవడం లేదని దీనికి సంబంధించి సవరణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మీసేవ రెవెన్యూ అధి కారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.శ్రీరాంపూర్ మండలం భీమారం పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రమ్య తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికా రికి రాస్తూ అర్హత పరిశీలించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించేందుకు 2కె రన్

### కలెక్టర్ గరిమ అగ్రవాల్




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** విద్యార్థులు, యువతలో ఆరోగ్యం.. ఫిట్నెస్ పై అవగాహన కల్పించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల్లో 2కే రన్ నిర్వహించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 18వ తేదీ నుంచి ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువ జన క్రీడా వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2కే రన్ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వ ర్యంలో సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజ రయ్యారు. జెండా ఊపి 2 కే రన్ ప్రారంభించి.. అంబే ద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు పాల్గొ న్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలి టీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసి డెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీ క్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్.. అలైవ్ లో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పిం చామని డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయిం చామని పేర్కొన్నారు. చైల్డ్ సేఫ్టీ వీక్ కింద మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని, పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ఈ నెల 19 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కెరీర్ & నైపుణ్యాభివృద్ధి నిర్వహించి, ఉపాధి అవకా శాలు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకత్వంపై యువ తకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీన సిరిసిల్లలోని మినీ స్టేడియంలో క్రీడా దినోత్స వంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, కరాటే, షటిల్ బ్యాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు. ఈ నెల 22వ జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు ఉదయం వేములవాడ పరిధిలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, హరిత హోటల్ సమీపంలోని పరిసరాలలో స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం సిరిసిల్ల కొత్త చెరువు వద్ద సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో నిర్వహించే ప్రతి కార్య క్రమంలో యువత, కిశోర బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, డీవైఎస్ఓ రాందాస్ పాల్గొన్నారు.

## ప్రాణహాని ఉంది...

# నన్ను రక్షించండి



### ప్రజావాణిలో ఓ వృద్ధురాలి ఆవేదన

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన వృద్ధురాలు వేల్పుల రాధమ్మ తన ఇంట్లో ఆశ్రయం కల్పించిన మరిది పెద్ద కుమారుడు వేల్పుల వెంకటేష్ ప్రస్తుతం నా ప్రాణాలకు ముప్పుగా మారాడని, అతడిని వెంటనే తన ఇంటి నుంచి పంపించేలా చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావా ణిలో కలెక్టర్ చిత్రామిశ్రాను కలిసి వినతి పత్రం అందజేసింది. నెల రోజుల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. నా భర్త చనిపోయాక అతని పేరు మీద ఉన్న డబ్బులు తీసుకునేందుకు నామినీ సంతకం కావాలని చెప్పి నాతో ఒక బాండ్ పేపర్ పై వేలిముద్రలు తీసుకున్నాడని తెలి పింది. తీరా అది వేరే వారితో చదివిస్తే దత్తత అని రాయించుకుని మోసం చేశాడని ఆవే దన వ్యక్తం చేసింది. నాకు తెలియకుండా తన ఆధార్ కార్డులో నా భర్త పేరు మార్చుకు న్నట్లు తెలిసిందని, ఇప్పుడు ఉన్న తన ఆస్తిని తన పేరున రాయాలని ఒత్తిడి చేస్తూ మాన సిక వేదింపులు, బెదిరింపులకు పాల్పడుతు న్నాడని , ఒక సంధర్భంలో దాడికి సైతం ప్రయత్నించాడని రాధమ్మ తెలిపారు. లీగల్ నోటీసులు పంపిస్తా అంటూ మానసిక వేద నకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. గతంలో భూమి విక్రయించిన విష యంపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపింది. తనతో పాటు నా భూమి కొను గోలు చేసిన ముస్కు లక్ష్మి , వేల్పుల శ్రీనివాస్ కుటుంబాలకు సైతం ప్రాణహాని ఉందని పేర్కొంది. తక్షణ పోలీసు రక్షణ కల్పించా లని, అతని వెంటనే తన ఇంటి నుంచి ఖాళీ చేయించాలని వేడుకుంది.

## యువత నిరంతర సాధన ద్వారా

# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలరు

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** యువత క్రమశిక్షణతో నిరంతర సాధన చేస్తే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలరని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా కలె క్టర్ చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మెగా మాక్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతుల చెక్కులను అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.10,000, ద్వితీయ బహుమతిగా రూ.5,000 చెక్కులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ యువశక్తి ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా యువతకు పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థుల కొరకు మెగా మాక్ టెస్ట్ మరియు ఈవెంట్స్ నిర్వహించినట్లు తెలి పారు.యువత పోలీస్ ఉద్యోగాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండా లని, రాబోయే నోటిఫికేషన్లకు సమర్థంగా సిద్ధమై ఉద్యోగాలు సాధిం చాలని సూచించారు. లక్ష్య సాధనకు వ్యక్తిగత శిక్షణ, క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన ఎంతో అవసరమని తెలిపారు. పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలరని పేర్కొ న్నారు. రాబోయే రోజుల్లో కూడా యువతకు ఉపయోగపడే విధంగా మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, పోలీస్ యువశక్తి కార్యక్రమం కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరిస్తున్నాం

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజావాణికి వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలించి... చట్ట పరిదిలో అర్హత కలిగిన సమస్యలను పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ప్రజావాణిలో పలు సెక్షన్ల అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణల్లో గల కళాభారతిలో సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ పరిదిలోని పలు డివిజన్ల నుండి పలు రకాల సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 12 దరఖాస్తులలో టౌన్ ప్లానింగ్ విభాగం నుండి 5, రెవెన్యూ 3, ఇంజనీరింగ్ 2, పారిశుధ్యం 1, మెప్మా 1 చొప్పున వచ్చాయి. ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగం కు నగరంలో జరుగుతున్న



అనధికారిక నిర్మాణాలు(అనాథరైజ్డ్ కన్ స్ట్రక్షన్,) ఇంటి పన్నుల సవరణ( హౌజ్ టాక్స్ రివైజ్డ్) డివిజన్లలో డ్రైనేజీల సమస్యలు తదితర సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తుల ద్వారా కమీషనర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, డిసిపి బషీరొద్దిన్, డీఈ లచ్చిరెడ్డి, ఏసిపి శ్రీధర్, సూపరింటెండెంట్ సునీల్, షాహిదా పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/సారంగాపూర్:** సారంగాపూర్ మండలం పోతారం గ్రామ గణేష్ పల్లికి చెందిన దావెల్లి లక్ష్మి కారు ప్రమాదంలో మృతి చెందగా, విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట సర్పంచులు జ్యోతి శ్రీనివాస్, మాధవి బాపిరాజు తదితరులు ఉన్నారు.

## రక్తహీనత, డయాబెటిస్‌పై అవగాహన



**ప్రజాపక్షం/రాయికల్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణ కేంద్రంలోని బస్తీ దవాఖానలో సోమవారం కిషోర బాలికలకు రక్తహీనత (అనీమియా), డయాబెటిస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే ఎంఓ డా. కస్తూరి రేవతి మాట్లాడుతూ కిషోర బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రక్తహీనత, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన మందులను అందిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత తీవ్రంగా ఉన్న బాలికలను మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యుడు డా. సబీర్ మొహమ్మద్, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, స్టాఫ్ నర్స్ వసంత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మెప్మా ఆర్పీలు, కిషోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల బంద్‌కు సహకరించాలి

**ప్రజాపక్షం/రాయికల్ :** ఆన్లైన్లో ద్వారా మందుల విక్రయాలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న తలపెట్టిన మెడికల్ షాపుల బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం రాయికల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో నాగార్జున, ఎస్ఐ సుదీర్ రావులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గరిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా మందులు కావలసిన వారు ఒకరోజు ముందే కొనుగోలు చేసుకోవాలని కోరారు. బంద్ కు ప్రతి మెడికల్ అసోసియేషన్ సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిరిపురం గణేష్,సభ్యులు గడ్డల శ్రీనివాస్, రంజిత్,నాగమల్ల శ్రీకర్,హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను గుర్తించి సంక్షేమ పథకాలు,పెన్షన్లు అందించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** సమాజంలోని అన్ని రంగాలలో ఉన్న కళాకారులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అందించడంతో పాటు వారందరినీ ఆదుకొనుటకు పెన్షన్లు ఇవ్వాలని తెలంగాణ ప్రజానాట్యమంలి కరీంనగర్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి వరుకోలు సదానందం,దుడ్డేల సమ్మయ్య కోరారు. సోమవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర 4వ మహసభల వాల్ పోస్టర్స్ ను సదానందం,సమ్మయ్య తో పాటు కళాకారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదానందం, సమ్మయ్య మాట్లాడుతూ ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవమైన మే 25వ తేదీని పురస్కరించుకొని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర 4వ మహాసభలు మే 25,26వ తేదీలలో రెండు రోజుల పాటు హైదారాబాద్ లో జరిగనున్నాయని ఆ మహాసభలను విజయవంతం చేయడా



నికి జిల్లా నుండి పెద్దఎత్తున కళాకారులు తరలి రావాలని పిలుపునిచ్చారు.జిల్లాలో అనేక మంది కళాకారులు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,జానపద,యక్షగాన,బుర్ర కథ,ఒగ్గు కథ, వీధి బాగోత కళారుల బ్రతుకులు చాలా దుర్భరంగా ఉన్నాయని ప్రభుత్వం వారిని గుర్తించాలని కళాకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వాలని సదానందం, సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షురాలు కెంసారం కోమల, సహాయ కార్యదర్శులు జక్కి మంజుల, గుర్రం సదానందం, రాజమౌళి, దుడ్డేల రవి, సముద్రాల వెంకన్న పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/కరీంనగర్:** మే 19వ తేదీన దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర సంపత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన మహోన్నత నేత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపిన మహనీయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, మొట్టమొదట దేశంలోనే వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మాణం చేసి కష్టజీవులు అందర్నీ సంఘం ద్వారా ఏకతాటి పైకి తీసుకొచ్చి వర్గ పోరాటాన్ని



నిర్మించిన నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. ఆయన నిర్మించిన సంఘమే మన వ్యవసాయ కార్మిక సంఘం అని రానున్న కాలంలో ఈ దేశంలో సమ సమాజం కోసం వర్గ రహిత సమాజాన్ని నిర్మించేందుకు వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలుగా వర్గ ఉద్యమాల్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల దగ్గర, మండల కేంద్రాలలో తప్పకుండా శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి అనంతరం వర్ధంతి సభ జరపాలని, ఆయన స్ఫూర్తిని స్మరించుకుంటూ సంఘాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బూరుగుపల్లి గ్రామంలో నిత్య జనగణమన



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ఐ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిత్య జనగణమన , నిత్య రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. దేశభక్తి భావాన్ని పెంపొందించడం, ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంచడం లక్ష్యంగా ప్రతి రోజు జనగణమన, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. అనంతరం గ్రామస్తులతో కలిసి రోడ్డు భద్రతపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ సంధర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి గ్రామంలో అవగాహన కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. గ్రామస్తులు కార్యక్రమాన్ని అభినందిస్తూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దూలం కళ్యాణ్, ఉపసర్పంచ్ అన్నల్ దాస్ తిరుపతి, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాన్ని కిశోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ధర్మపురి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మున్సిపల్ పరిధిలోని నక్కలపేట ఇందిరమ్మ కాలనీ బస్తీ దవాఖానలో ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్న కిషోర్ బాలికల ఆరోగ్య శిభిరాన్ని సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ప్రారంభించారు.11 నుండి 18 ఏళ్ల వయస్సు గల బాలికల ఆరోగ్య పరిరక్షణ, అవగాహన కొరకై నిర్వహిస్తున్న ఈ శిబిరంలో పలు ఆరోగ్య పరీక్షలు జరుపనున్నారు. ముఖ్యంగా రక్తహీనత, మధుమేహం, బీఎంఐ పరీక్షలతో పాటు మెన్స్ట్రువల్ హైజిన్ పై అవగాహన నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఇలాంటి శిబిరాలు వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి సరైన వైద్య సలహాలు పొందేందుకు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరవేణి నాగలక్ష్మి ,నేరేళ్ల వైద్యాధికారి శివకుమారి,ఆర్బి ఎస్కె మెడికల్ ఆఫీసర్ వెంకటేష్, ఆశావర్కర్లు,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతుల ప్రయోజనార్థం చేపట్టిన “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమం నిర్వహించారు.వ్యవసాయ శాస్త్రవేత్త భవ్య , వ్యవసాయ అధికారి కరుణ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ..సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు . రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోవడంతో పాటు మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తెలిపారు. భూమి ఆరోగ్యం కాపాడడంతో పాటు నాణ్యమైన విషరహిత ఆహార ఉత్పత్తుల కోసం రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు. జీవ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పంటల మార్పిడి, సేంద్రియ ద్రావణాల వినియోగం వంటి పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చని రైతులకు వివరించారు.యూరియాను విపరీతంగా వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బ తింటుందని దానిని తగ్గించి సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. విశ్వవిద్యాలయం సిఫారసు విడుదల చేసిన మెరుగైన వరి రకాల సాగు పోషకాల నిర్వహణ పద్ధతులను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త భవ్య, టీచింగ్ అసోసియేట్ అష్ఫాక్, ఎంఏవో కరుణ ,ఏఈవో ఫిర్దోస్,గ్రామ సర్పంచ్ శోభన్ గౌడ్, ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ రాజ్ రెడ్డి ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం అధ్యక్షుడిగా గంప వెంకటరమణ

**ప్రజాపక్షం/పెగడపల్లి:** పెగడపల్లి మండల కేంద్రంలో వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా గంప వెంకటరమణ వరుసగా ఆరవసారి ఏకగ్రీవంగా ఎన్నికై రికార్డు సృష్టించారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి భాస్కర్, కోశాధికారిగా మాసూరి పార్థసారధి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గంప వెంకటరమణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆరోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వర్తక సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో వర్తక సంఘం అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, వ్యాపారుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. వర్తక సంఘాన్ని మరింత బలోపేతం చేసి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు మనోహర్, సుదర్శన్, మునీందర్, రవి, రాజేశం, అంజయ్య,వెంకటేశం,తిరుపతి,శ్రీనివాస్, రాజశేఖర్, సుదర్శన్,తిరుపతి, రాజేశం,మల్లేషం, కొమురయ్య, శంకర్, అంజయ్య, ఎల్లయ్య తదితర వ్యాపారులు మరియు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదం

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** దివ్యాంగుల సాధికారతకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సంస్థ ఆధ్వర్యంలో, సమగ్ర శిక్ష మరియు జిల్లా విద్యాశాఖ కార్యాలయం పెద్దపల్లి సంయుక్తంగా నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. దివ్యాంగులు విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావడానికి అవసరమైన సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సహాయ ఉపకరణాలు వారి దైనందిన జీవితాన్ని సులభతరం చేయడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ క్యాంప్‌లో మొత్తం 75 మంది దివ్యాంగులకు 94 ఉపకరణాలు అందజేశారు. వాటిలో ట్రై సైకిళ్లు, 6 సీపీ చెయిర్లు,40 టీఎల్ఎం కిట్లు,1 విజువల్లి



ఇంపెయిర్డ్ కిట్ (సుగమ్య కేన్),18 వీల్ చెయిర్లు, 28 హియరింగ్ ఎయిడ్స్, 1 రోలేటర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శారద,సీఎంఓ కవిత, కోఆర్డినేటర్ మల్లేష్ గౌడ్,హెచ్ఎం అరుణ,అన్ని మండలాల ఐఈఆర్పీలు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీకేజీ పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి

**ప్రజాపక్షం/కొడిమ్యాల :** మండలంలోని తిప్పాయపల్లి గ్రామంలో తాగునీటి పైప్‌లైన్ లీకేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు గ్రామస్థులు వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో ఉన్న పైప్‌లైన్‌పై బాసం భాగ్యమ్మ అక్రమంగా మట్టి పోయడంతో పైప్‌లైన్ పగిలి లీకేజీ ఏర్పడిందని తెలిపారు. ఇదే పైప్‌లైన్ ద్వారా గ్రామానికి తాగునీటి సరఫరా జరుగుతోందన్నారు.లీకేజీ మరమ్మతుల కోసం గ్రామపంచాయతీ సిబ్బంది వెళ్లగా సంబంధిత మహిళ పనులను అడ్డుకున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై ఎంపీఓ, ఎంపీడీఓలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్ లీకేజీ సమస్యను పరిష్కరించి గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని కోరారు.సర్పంచ్ ల్యాగల రాజేశం,ఉపసర్పంచ్ అరవింద్, వార్డు సభ్యులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల గడి బురుజు స్థలాలను ప్రజా ప్రయోజనాలకు వాడండి

**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల పట్టణంలోని చారిత్రత్మక గడి బురుజు స్థలాల్లో నకిలీ దస్తావేజులతో అక్రమంగా వేసిన విఎల్టీలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు కోరుట్ల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో ),గడి స్థలాల విచారణ అధికారి జీవాకర్ రెడ్డికి సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు పూర్తి మద్దతుతో చేసిన సంతకాల ప్రతులను ఆర్డీవో కు అందజేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం మాట్లాడుతూ కోరుట్ల గడి బురుజులు, కోనేరు మరియు సంబంధిత స్థలాలు చాళుక్య–జైనుల కాలం నాటి చారిత్రక వారసత్వ సంపద అని తెలిపారు. ఈ ప్రజా ఆస్తులను కొంత మంది నకిలీ దస్తావేజులతో ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ H.No 64228 ఆధారంగా 5,800 గజాల భూమిపై చట్ట విరుద్ధంగా కమీషనర్ తో లోపాయికారీ ఒప్పందం చేసుకుని విఎల్టీలు పొందారని ఆరోపించారు.ఈ అంశంపై ప్రజలు, అఖిలపక్ష ప్రజాసంఘాలు ఇప్పటికే అనేక దశల్లో నిరసనలు, దీక్షలు, రాస్తారోకోలు నిర్వహించాయని తెలిపారు. ప్రజల అభిప్రాయానికి మద్దతుగా కోరుట్ల మున్సిపల్ పరిధిలోని అన్ని పార్టీల కౌన్సిలర్లు, అధికార కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఛైర్పర్సన్, వైస్ చైర్మన్, మాజీ చైర్మన్లు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు అక్రమ విఎల్టీలను రద్దు చేయాలని ఏకగ్రీవంగా సంతకాలు చేశారని పేర్కొన్నారు.బతుకమ్మ, గణేష్, మొహర్రం వంటి సాంప్రదాయ ఉత్సవాలు యథావిధిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం,సుతారి రాములు , పేట భాస్కర్, ఎం.డి.ముజాహిద్, చింత భూమేశ్వర్, కుంచెం శంకర్, షాహేద్ మహ్మద్ షేక్,శనిగారపు రాజేష్, పాల్గొన్నారు.

## జన జాతీయ గరిమా ఉత్సవం ప్రారంభం

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన జాతీయ గరిమా ఉత్సవం 2026 (జన భాగీదారి అభియాన్) కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం బట్టుపల్లి గ్రామం ఎంపిక చేయబడినట్లు,ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారికంగా ప్రారంభించినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మే 18 నుండి మే 25 వరకు బట్టుపల్లి గ్రామంలో గిరిజన ప్రజల కోసం ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్క గిరిజన లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలను వంద శాతం చేరవేయడమే ఈ అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.ఈ ప్రత్యేక క్యాంపుల ద్వారా ఆధార్ కార్డ్,ఆయుష్మాన్ భారత్ కార్డ్,పి యం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్, పి యం జన ధన యోజన, అటవీ హక్కుల చట్టం పట్టా, రేషన్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు ఉచిత ఆరోగ్య సేవలు ప్రతి ఒక్క అర్హునికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.బట్టుపల్లి గ్రామ గిరిజన ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## సమష్టి కృషి తో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా సోమవారం రామగుండం3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని లో నిర్వహించిన కార్యమాన్ని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లడుతూ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ, ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా,పెరుగుతున్న ఖర్చు లను ప్రతి ఉద్యోగి దృష్టిలో ఉంచుకొని డీజిల్ పై ఖర్చు తగ్గిస్తూ యంత్రాలను వినియోగించాలని, మరమ్మత్తులను తగ్గించాలని ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో భాగంగా సింగరేణి



సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇకార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ఇతర అధికారులు,కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంపు, అన్ లోడింగ్ చేయడం, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతి రోజు ఉదయం 08.00 గంటలకు జిల్లా కలెక్టర్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని సూచించారు. రైస్ మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. హమాలీలకు భోజనం, వైద్య సేవలు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ ,యూత్ ఆద్వర్యం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా స్వామి వివేకానంద స్టేడియం నుండి 5k మారథాన్ రన్ ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు.ప్రతి రోజు యోగ సాధన ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని,ప్రతి మనిషి జీవితంలో యోగ, వాకింగ్, వ్యాయామాన్ని భాగం చేసుకోవాలన్నారు.నేటి విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేందుకు గాను ముఖ్యమంత్రి గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు సీఎం కప్ పోటీలు నిర్వహించారన్నారు.గ్రామీణ నైపుణ్యం గల క్రీడాకారులను వెలికి తీయడమే సీఎం కప్ ముఖ్య ఉద్దేశమన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో క్రీడలు, క్రీడా మైదానాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి, కౌన్సిలర్ అరవ లక్ష్మి ,జిల్లా క్రీడల అధికారి రవి బాబు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మతపరమైన నిబంధనలు తొలగించాలి

**ప్రజాపక్షం/కొడిమ్యాల :** షెడ్యూల్డ్ క్యాస్ట్ ఆర్డర్–1950లోని మతపరమైన నిబంధనలు పూర్తిగా చట్టవిరుద్ధమని, వాటిని వెంటనే తొలగించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు మానవ హక్కుల నేర నిరోధక సంఘం సభ్యులు వినతి పత్రం సమర్పించారు. మతం మారిన దళితులను ఎస్సీ జాబితా నుంచి తొలగించడం ద్వారా వారి ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని, ఎస్సీ వర్గాలకు చెందిన వ్యక్తులు ఏ మతాన్ని ఆచరించినా ఎస్సీ హోదా కోల్పోకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 17, 21, 25 ప్రకారం సమాన హక్కులు కల్పించాలని కోరారు.ఎస్సీలు బానిసలు కాదని, ద్వితీయ శ్రేణి పౌరులు అంతకంటే కాదని పేర్కొన్నారు. ఓసీ, బీసీ, ఎస్టీ వర్గాలకు ఉన్న తరహాలోనే ఎస్సీ వర్గాలకు కూడా సమాన హక్కులు, స్వేచ్ఛ కల్పించాలని వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్‌పీసీఏ జిల్లా అధ్యక్షుడు పర్లపల్లి ఏలీయా, సభ్యులు చిర్ర డేవిడ్ రాజు, చిర్ర చింటు, బొడ్డెల్లి స్తెఫను, చిర్ర దాస్, ఎలగుర్తి జాన్సన్ కిరణ్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలి

–**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించారని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ లబ్ధిదారులకు సూచించారు.ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాకపోయిన వారి వివరాలను సేకరించడంతో పాటు, ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టీ. రమేష్,వార్డ్ అధికారులు, ఏఈ నవ్య , కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అధికారులు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అంజయ్య,రజనీకాంత్,ఉన్నారు.

# ఎల్‌బినగర్‌లో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపి-

ప్రజాపక్షం/పెద్దపల్లి : సోమవారం రోజున 41వ డివిజన్ ఎల్బీనగర్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని డ్వాక్రా గ్రూపులలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తున్న క్రమంలో 41వ డివిజన్ ఎల్బీనగర్లోని స్వయం సహాయక సంఘాల్లోని గ్రూపు మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ ఫ్లోర్ లీడర్ 41 డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ రాష్ట్రంలో గత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ఆడబిడ్డలందరికీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం అది కూడా నాణ్యతతో కూడిన చీరలను ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తున్న క్రమంలో డ్వాక్రా మహిళా సంఘాల్లోని మహిళలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరులో భాగస్వాములై రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారికి చేరే విధంగా పనిచేయాలని సూర్య విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు రాణవేణి సుధీర్ , పోతరాజు నాగరాజు మెప్మా ఆర్పీలు స్వర్ణలత, భాగ్య, సరోజన, పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతపై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/సారంగాపూర్:సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో మహిళల సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామి కూలీలకు మహిళల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, హక్కులు, సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించారు. అత్యవసర సహాయ సంఖ్యలైన 100 (పోలీసు సహాయం), 181 (మహిళల సహాయ కేంద్రం), 1098 (బాలల సహాయ కేంద్రం),1930 (అంతర్జాల మోసాల నివారణ సహాయం), 14567 (వృద్ధుల సహాయం), 14416 (మత్తు పదార్థాల అలవాటు నివారణ సేవలు) గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాస మహేష్, మహిళల సాధికారత కేంద్ర సిబ్బంది స్వప్న, గౌతమి, హేమశ్రీ, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## తూకంలో మోసాలను అరికట్టాలని రోడ్డెక్కిన రైతన్న

ప్రజాపక్షం/మల్లాపూర్ : సొసైటీ పరిధిలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో తూకంలో మోసాలు జరుగుతున్నాయని వాటిని తక్షణమే అరికట్టాలని కోరుతూ ముత్యంపేట గ్రామానికి చెందిన రైతులు సోమవారం రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. సొసైటీ పరిధిలోని రాఘవపేటలో కొనుగోలు కేంద్రంలో ఒక తీరు, ముత్యంపేట కొనుగోలు కేంద్రంలో మరో తీరు నడుస్తుందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై అనిల్ సంఘటన చేరుకుని రైతులతో మాట్లాడినప్పటికీ సంబంధిత సొసైటీ చైర్మన్,అధికారులు హామీ ఇస్తే తప్ప విరమించేదిలేదని భీష్మించు కూర్చున్నారు. ఇక్కడ రైతులు గౌరు నగేష్, సుద్దాల చిన్న గంగారం, జలపతి, రంజిత్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రేగుంట గ్రామాభివృద్ధికి సహకరించాలి

ప్రజాపక్షం/మల్లాపూర్: రేగుంట గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ సోమవారం ఎంపీ ధర్మపురి అరవింద్ ను కలిశారు. రేగుంట గ్రామంలో పల్లె దవఖాన భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, అదే విధంగా అంగన్వాడి శాశ్వత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి , మండల ఉపాధ్యక్షుడు లవంగ శివ,జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి ,బిజెపి ఐటీ సెల్ కన్వీనర్ బండారి వెంకటేష్,వార్డు సభ్యులు రాజారెడ్డి,వినోద్,తదితరులు ఉన్నారు.

## ముగిసిన మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం



ప్రజాపక్షం/ముత్తారం: గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా స్థిరపడాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ర్యాంప్ (RAMP) ప్రాజెక్ట్ ఆలిఫ్ మహిళల శక్తి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని గత నెల 18 తేదీన గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ ప్రారంభించిన విషయం తెలిసిందే.ఈ శిక్షణ కేంద్రంలో చేరిన మహిళలకు నెల రోజుల పాటు ఉచితంగా వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తూ శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. సోమవారం జరిగిన ముగింపు వేడుకలో గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహిళలు ప్రభుత్వం, ర్యాంప్ ప్రాజెక్ట్ ఆలిఫ్ కల్పించిన ఇటువంటి ఉచిత శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా సొంతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న ర్యాంప్ ప్రాజెక్ట్ ఆలిఫ్ సామాజిక సేవలను ఆయన అభినందించారు.గత 30 రోజులుగా ఎంతో ఓపికతో, కష్టపడి తమకు అద్భుతమైన శిక్షణ ఇచ్చిన ట్రైనర్ శ్యామల ని ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, ర్యాంప్ ప్రాజెక్ట్ నిర్వాహకులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్: శ్రీమాతా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాసర్ల రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో సంస్థ డైరెక్టర్ల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ కాసర్ల రాజు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో, ప్రమాదాల సమయంలో మరియు క్యాన్సర్,తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాధితులను కాపాడటంలో మనం చేసే రక్తదానం ఎంతో కీలకమని,ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని అన్నారు.18 నుండి 65 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి మెరుగుపడటమే కాకుండా గుండె జబ్బుల ముప్పు తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుందని, రక్తదానంపై ఉన్న అపోహలను వీడి ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుజ్జుల కుమార్, నాయకులు పుల్లయ్య,శ్రీనివాస్ గౌడ్,జగన్,జెట్టి శ్రీనివాస్, కంపెనీ సీఎంఓ,డైరెక్టర్లు కోట మల్లేష్,బొడ్డు సుమన్, బొడ్డుపల్లి రవి,డాక్టర్ శ్రీనివాస్, పరశురామ్ గౌడ్, బండ రాజన్న,కొమిరిశెట్టి శ్రీనివాస్, శ్యామ్ కుమార్ గౌడ్, సంతోష్, వెంకటేష్, వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలి



ప్రజాపక్షం/మానకొండూర్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మంత్రి పదవి నుండి వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారిపై బైఠాయించి ప్లకార్డులతో బండి సంజయ్ కి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ధర్నాలో పాల్గొన్న మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ, కేంద్ర మంత్రి కుమారుడు సాయి భగీరథ్ మైనర్ అమ్మాయిపై అఘాత్యానికి పాల్పడటం అత్యంత దారుణమన్నారు. భగీరథ్ తండ్రి బండి సంజయ్ ను ఏ 2 గా చేర్చి అతనిపై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాపాడుతున్నాడని రసమయి ఆరోపించారు. కేసు విచారణ సజావుగా సాగాలంటే బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మానకొండూర్ సిఐ పి.శ్రీలత రాస్తారోకో చేస్తున్న ప్రాంతానికి చేరుకుని రాస్తారోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, ఉల్లెంగుల ఏకానందం, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ లు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, వెన్న అనిల్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, గంప వెంకన్న, గంట మహిపాల్, శాతరాజు యాదగిరి, బత్తిని కీర్తిలత, గోపు ఈశ్వర్ రెడ్డి, నెల్లి మురళి, గంగినేని మల్లేష్, పిట్టల మధు, రహమత్, ఆడెపు రమేష్, గుర్రం కిరణ్ గౌడ్, బూర్గుపల్లి చంద్రమౌళి, శామంతుల శ్రీనివాస్, వివిధ మండలాల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాల భర్తీకి 22న జాబ్ మేళా

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 22 శుక్రవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫోన్‌పే కంపెనీలో మొత్తం 50 బిజినెస్ డెవలప్‌మెంట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన వారు అర్హులని, వయస్సు 18 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉండాలని అన్నారు. కేవలం పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.18 వేల నుండి రూ.22 వేల వరకు వేతనం అందజేయనున్నట్లు, ఎంపికైన అభ్యర్థులు పెద్దపల్లి, రామగుండం, జమ్మికుంట, మంథని, కాళేశ్వరం, కాటారం, హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు మే 22న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ బయోడేటా/రెజ్యూమే, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్ లెటర్ తీసుకొని రూమ్ నెంబర్ 233, మొదటి అంతస్తు, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం పెద్దపల్లిలో హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణిలో 5 దరఖాస్తులు

ప్రజాపక్షం/మానకొండూర్: మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 5 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. భూమికి సంబంధించి 4 ఇందిరమ్మ ఇళ్లు సంబంధించి 1 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.వరలక్ష్మి, హౌసింగ్ ఏఈ కృష్ణ, పిఆర్ ఏఈ వెంకన్న, ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఇరిగేషన్ ఏఈ సునంద, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం

ప్రజాపక్షం/పెద్దపల్లి : అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు శాఖ కు పాదం తో అణచివేస్తుందని పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్. అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్, ఐటీఐ కళాశాల పరిసర ప్రాంతాల్లో పెద్దపల్లి పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఇటీవల చోటుచేసుకుంటున్న వరుస దొంగతనాలు, గంజాయి అక్రమ రవాణా అనుమానాస్పద కార్యకలాపాల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.తనిఖీల్లో భాగంగా ప్రయాణికుల సామాన్లు, అనుమానిత ప్రాంతాలు, నిర్జన ప్రదేశాలను డాగ్ స్క్వాడ్ సహాయంతో పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల భద్రతే లక్ష్యంగా కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో నిరంతర తనిఖీలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.నేరాల నియంత్రణతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీకేజీ పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి

ప్రజాపక్షం/కొడిమ్యాల : మండలంలోని తిప్పాయపల్లి గ్రామంలో తాగునీటి పైప్‌లైన్ లీకేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు గ్రామస్థులు వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో ఉన్న పైప్‌లైన్‌పై బాసం భాగ్యమ్మ అక్రమంగా మట్టి పోయడంతో పైప్‌లైన్ పగిలి లీకేజీ ఏర్పడిందని తెలిపారు. ఇదే పైప్‌లైన్ ద్వారా గ్రామానికి తాగునీటి సరఫరా జరుగుతోందన్నారు.లీకేజీ మరమ్మతుల కోసం గ్రామపంచాయతీ సిబ్బంది వెళ్లగా సంబంధిత మహిళ పనులను అడ్డుకున్నట్లు పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్ లీకేజీ సమస్యను పరిష్కరించి గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని కోరారు.సర్పంచ్ ల్యాగల రాజేశం,ఉపసర్పంచ్ అరవింద్, వార్డు సభ్యులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా, 2 కె రన్



**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రజాపాలన సందర్భంగా, క్రీడా వారోత్సవాలలో భాగంగా యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్ సందర్భంగా యోగా, 2కె మారథన్ కార్యక్రమంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యమైన జీవనం కోసం యోగ, వ్యాయమం నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుఖేష్, ఎంఇఓ సదానందం, ఏఓ రాజశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ గోవర్ధన్ పలువురు అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలాన్ని కాపాడండి



**ప్రజాపక్షం / ముథోల్ :** మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 656 లో 1.16 గంటల స్మశాన వాటికను కాపాడాలని కోరుతూ మున్నూరు కాపు సంఘ నాయకులు సోమవారం తహసిల్దార్ శ్రీలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో కొందరు స్మశాన వాటిక భూమిని కాపాడాలని కోరారు. సర్వే నెంబర్ 656 భూమిని సర్వే చేయించి తమ స్మశాన వాటికను కాపాడి తమకు న్యాయం చేయాలని విన్నవించారు. స్మశాన వాటిక అనుబంధ భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి చట్ట విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకోనున్నట్టు తమ దృష్టికి వచ్చిందని వెంటనే అట్టి భూమిపై సర్వే చేయించి స్మశాన వాటిక భూమిని కాపాడాలని విన్నవిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



**ప్రజాపక్షం / తానూర్ :** తానూర్ మండలం లోని కోలూర్ గ్రామంలో సాగుతున్న ఉపాది హామీ పనులను ఎంపిడిఓ శ్రీధర్, ఏపిఓ శివలింగయ్య స్థానిక సర్పంచ్ బోడ్కె మాధవరావుతో కలిసి సోమవారం పరిశీలించారు. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలు ఉదయం 6 గంటలకే పని ప్రదేశానికి చేరుకుని ఫోటో దిగాలని వారు సూచించారు. కూలీలకు పలు సలహాలు ఇచ్చి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఏ గంగాప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ పోతన్న తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులపై అప్రమత్తతే రక్షణ



**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :** విపత్తుల సమయంలో అప్రమత్తతే ప్రాణ రక్షణకు మార్గమని జిల్లా అటవీ అధికారి బాలమణి పేర్కొన్నారు. సిర్పూర్ రేంజ్ పరిధిలోని వేంపల్లి అటవీ ప్రాంతంలో సోమవారం అటవీ శాఖ, జాతీయ విపత్తు నిర్వహణ దళం ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణపై మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని చెప్పారు. మాక్ డ్రిల్స్ ద్వారా సిబ్బందిలో అప్రమత్తత పెరిగి, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఉదయం ఏడు గంటలకు బేస్ క్యాంప్ వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ శాఖలు చేపట్టాల్సిన తక్షణ రక్షణ చర్యలను ప్రదర్శించారు. విపత్తుల సమయంలో ప్రజలకు వేగవంతమైన సహాయం ఎలా అందించాలనే అంశాలపై అధికారులు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి అప్పయ్య, అటవీ శాఖ అధికారులు, జాతీయ విపత్తు నిర్వహణ దళం సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** మంచిర్యాల్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదో డివిజన్ అరుణక్క నగర్ లో గత 20 సంవత్సరాలుగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి మేయర్ దర్ని మధుకర్ చర్యలు చేపట్టారు. సోమవారం ఆయన ఈ ప్రాంతంలో ఆకస్మికంగా పర్యటించి, జెసిబి సహాయంతో డ్రైనేజీలోని చెట్లు, పూడిక తొలగించే పనులను ప్రారంభించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా మేయర్ హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలతో మాట్లాడి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల రాము, డివిజన్ ఇన్ చార్జ్ అట్కాపురం సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు అప్రైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా గంగాధర్



**ప్రజాపక్షం / జన్నారం :** తెలంగాణ రాష్ట్ర డిసిసి సహకార బ్యాంకు అప్రైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీరాములు గంగాధర్ నియమితులయ్యారు. హైదరాబాద్ లోని కోటి బీసి సాధికారిక సంస్థ బీసి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆల్ బ్యాంకు అప్రైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి రాఘవ చారి చేతుల మీదుగా ఆయన ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, అప్రైజర్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. సుమారు 250 మంది సభ్యుల సమక్షంలో శ్రీరాములు గంగాధర్ ను శాలువాతో సన్మానించి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమం లోనే అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీని ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శిగా కామారెడ్డి జిల్లాకు చెందిన శివకుమార్, కోశాధికారిగా నిజామాబాద్ కు చెందిన ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రంగారెడ్డి జిల్లాకు చెందిన కృష్ణమాచారి ఆంజనేయులను నియమించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగథం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# క్వార్టర్ల మరమ్మతుల్లో యాజమాన్యం నిర్లక్ష్యం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రతినిత్యం పాటుపడే కార్మికుల క్వార్టర్ల మరమ్మతుల విషయంలో యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కె 7 గనిలో విధులు నిర్వర్తిస్తున్న ఒక కార్మికుడికి కేటాయించిన క్వార్టర్ లో దర్వాజాలు, తలుపులు చెదలు పట్టి ఊడిపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ సమస్య పరిష్కారం కోసం సదరు కార్మికుడు గత ఏడాది జనవరిలోనే యాజమాన్యానికి దరఖాస్తు చేసుకున్నాడు. బాధితుడు ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినా పాత కాంట్రాక్ట్ సమయం పూర్తయిందని, కొత్త కాంట్రాక్ట్ రాగానే పనులు చేయిస్తామని కాలయాపన చేస్తున్నారు. దీంతో కార్మికుడితో పాటు అతని కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకే కుటుంబం, అధికారుల క్వార్టర్లలో ఇలాంటి పరిస్థితి వస్తే ఇంతే కాలయాపన చేస్తారా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి, కార్మికులు క్వార్టర్లలో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

## జస్టిస్ గుండా చంద్రయ్యకు నివాళి

**ప్రజాపక్షం / జన్నారం :** హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, తెలంగాణ తొలి మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ గుండా చంద్రయ్య అకాల మృతికి తిమ్మాపూర్ గ్రామ పంచాయతీలో సంతాప సభ నిర్వహించి నివాళులర్పించారు. సర్పంచ్ సంగీత రవి నాయక్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, శోకతప్త కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గుండా చంద్రయ్య సమాజానికి, నిరుపేదలకు చేసిన సేవలను ఈ సందర్భంగా గ్రామస్థులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఉపసర్పంచ్ నగేష్, మాజీ సర్పంచ్ జాడి గంగాధర్, మాజీ ఎంపిటిసి వెంకటస్వామి, కమల భూమయ్య, కె గంగయ్య, చిందం చంద్రయ్య, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి జాడి వెంకటయ్య, జనూరి మల్లయ్య, చిందం శ్రీనివాస్, నస్పూర్ యుగంధర్, నాడెం శ్రీనివాస్, బోర్లకుంట లచ్చయ్య పాల్గొన్నారు.

## దోస్త్ రెండో విడత అడ్మిషన్లు ప్రారంభం



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో దోస్త్ రెండో విడత ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివకృష్ణ తెలిపారు. ఈ నెల 25వ తేదీ వరకు గిరిజన విద్యార్థులు అడ్మిషన్ల కోసం కళాశాలలో సంప్రదించాలని సూచించారు. అర్హులైన విద్యార్థులకు కళాశాలలో దోస్త్ ఐడీని ఉచితంగా క్రియేట్ చేసి ఇస్తామని, ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని వాడుకోవాలని కోరారు. కళాశాలలో బీఏ, బీకాం(సీఏ), బీజెడ్‌సీ, ఎంపీసీఎస్, డాటా సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాల కోసం 9849390495, 7702752576 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## మండల కమిటీలలో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి



**ప్రజాపక్షం/మావల:** ఆదిలాబాద్ జిల్లాలోని మండల కమిటీలలో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా కమిటీ అధ్యక్షుడు మల్లాల మనోజ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాజకీయ నామినేటెడ్ పదవులలో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల కమిటీ అధ్యక్షుల నియామకాలలో మాదిగలకు చోటు కల్పించకపోవడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేస్ జాదవ్ పునరాలోచన చేసి, దరఖాస్తు చేసుకున్న మదిగ నాయకులకు మండల అధ్యక్ష పదవులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాదిగ జేఏసీ జిల్లా ఇన్‌చార్జ్ మోతే బారికరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాందాస్, నాయకులు సంజీవ్, దిలీప్ పాల్గొన్నారు.

## ఎరువుల సమతుల్య వినియోగంపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం / కౌటాల :** పంటలలో యూరియా వాడకాన్ని తగ్గించి, ఎరువులు, పురుగుమందులను సమతుల్యంగా వినియోగించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ ఉపేంద్ర రైతులకు సూచించారు. కౌటాల మండలంలోని గుడ్లబోరి గ్రామంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పెద్ది మంగ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట మార్పిడి పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, సాగునీటి పొదుపు వంటి అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ సుమిత్ర, మండల వ్యవసాయ అధికారి ప్రేమలత, వ్యవసాయ విస్తరణ అధికారి అంజన్న, గ్రామ కార్యదర్శి భాస్కర్, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి లక్ష్యాల సాధనే ధ్యేయం



**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి సంస్థ నిర్దేశించు కున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు సంస్థ భవిష్యత్ అభి వృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులు మరింత నిబద్ధతతో పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు సోమవారం మందమర్రి ఏరియా లోని రామకృష్ణాపూర్ సిహెచ్ పి, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్స్ లలో మొదటి షిఫ్ట్ ఉద్యోగులతో మల్టీ డిపార్ట్ మెంటల్ సమీక్ష సమావేశాలు నిర్వహించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ సమావేశాల్లో అధికారులు మాట్లాడుతూ భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల్లో అత్యాధునిక యంత్రాల సమర్థ వినియోగం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని వివరించారు. యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథ కాలు, ఆర్థిక అంశాలు, భద్రతా ప్రమాణాలు, సాంకేతిక మార్పులపై అవగాహన కల్పించారు. ప్రతి ఉద్యోగి పూర్తి క్రమశిక్షణ, నిబద్ధతతో విధులను నిర్వర్తిస్తే నిర్దేశిత లక్ష్యాలు సులభంగా సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లో ఎస్ఓ టు జిఎం జివిల్ ప్రసాద్, ఆలిం డియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు ఇప్పకా యల లింగయ్య, బానయ్య, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, అడిషనల్ జనరల్ మేనేజర్ ఆర్ వివిఎస్ ఆర్ కే ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్లు సిహెచ్ అశోక్, కె కిరణ్ కుమార్, ధూప్ సింగ్, ఐటీ డిప్యూటీ మేనేజర్ రవి, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్, ఎస్ఈ చంద్రమౌళి, ఏరియా స్టోర్ ఇంచార్జ్ సురేష్, ఈఈ శశిధర్, మేనేజ్ మెంట్ ట్రైనీ శ్యామ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో ఆగని డీలక్స్ బస్సులు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రతినిత్యం నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన ఆర్టీసీ డిలక్స్ బస్సులు మోర్తాడ్ మండల కేంద్రంలో ఆపడం లేదని మండల వాసులు ఆరోపిస్తున్నారు. అలాగే నిజామాబాద్ జిల్లా బస్సులే కాకుండా ఇతర జిల్లాల డిలక్స్ బస్సులు సైతం మోర్తాడ్‌లో ఆపకపో వడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులను ఎదు ర్కోవాల్సి వస్తుంది. నిజామాబాద్ నుంచి మోర్తాడ్ వచ్చే ప్రయాణికులే గాని మెట్పల్లి, కరీంనగర్ నుంచి మోర్తాడ్ వచ్చే ప్రయాణి కులకు గాని మోర్తాడ్‌లో ఆర్టీసీ అన్ని డిపోల డిలక్స్ బస్సులు ఆపకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ విషయమై ఎన్నోసార్లు ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇంత పెద్ద మోర్తాడ్ మండల కేంద్రంలో అన్ని డిపోల ఆర్‌టిసి డీలక్స్ బస్సులు ఆపక పోవడం ఏంటని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇలా డీలక్స్ బస్సులు ఆపక పోవడంతో కొన్ని వేళల్లో సుదూర ప్రాంతా లలో పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యా ర్థినీ విద్యార్థులకు ఎంతో ఇబ్బంది కలుగు తుందని రవాణాశాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా ప్రజల మేలుకోరి మోర్తాడ్ బస్టాండ్‌లో ఆర్టీసీ అన్ని డిపోల డిలక్స్ బస్సులతో పాటు అన్ని రకాల బస్సులను నిలిపి ప్రయాణికులను తీసుకెళ్లాలని మండల ప్రజలు జిల్లా కలెక్టర్ ను ఆర్టీసీ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారికి సన్మానం



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** ఇటీవల జరి గిన తెలంగాణ రాష్ట్ర పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా మూడో స్థానం లోలో రావడం చాలా సంతోషమని నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఉప్పు కృష్ణం రాజు అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి భోజన్నను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ నిర్మల్‌జిల్లాలో విద్య పటిష్టానికి భోజన్న ఎన్నో చర్యలు తీసుకుంటు న్నారని విద్యాభివృద్ధికి క్షణం తీరిక లేకుండా పనిచేసే గొప్ప వ్యక్తి భోజన్న గారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బిసి సంక్షేమ సంఘం జిల్లా కో కన్వీనర్లు, కత్రోజు అశోక్ చారి, సిరికొండ రమేష్, జింక లక్ష్మీ నారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు మరకంటి జీవన్, అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్, బిసి సంక్షేమ సంఘం నాయ కులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్‌కు అసలైన బలం



**ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ :** కాంగ్రెస్ పార్టీకి అసలైన బలం కార్యకర్తలేనని, కష్టకాలంలో సైతం పార్టీ జెండాను మోసిన వారి త్యాగాలను ఎన్నటికీ మరువలేమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు నిర్వ హిస్తున్న "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మార్గ దర్శకత్వంలో క్యాతనపల్లి మునిసిపాలిటీ–రామకృష్ణా పూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని సోమ వారం ఆయన అధికారికంగా ప్రకటించారు. ఈ సంద ర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, యువతకు అవకాశాలు కల్పించడం, సామా జిక వర్గాల సమన్వయంతో పార్టీ నిర్మాణాన్ని విస్తరించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన కార్యవర్గంలో బీసీ, ఎస్సీ, కార్మిక, యువజన వర్గాలకు ప్రాధాన్యత కల్పిం చడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబాటుకు నిదర్శనమన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరా డుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లే బాధ్యతను ప్రతి నాయకుడు, కార్యకర్త సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొరియర్ బాయ్ అదృశ్యం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రా నికి చెందిన ఓ యువకుడు గత ఐదు రోజులుగా కనిపించకుండా పోయాడని బాధితుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎడపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె ఫయాజ్ కుమార్ ఎస్‌కె ఇర్ఫాన్(25) వృత్తి రీత్యా కొరియర్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 14వ తేది ఉదయం ఎవరికీ చెప్పకుండా తన బైక్ పై ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. గతంలో కూడా ఇర్ఫాన్ రెండు మూడు రోజుల పాటు బయ టకు వెళ్లి తిరిగి వచ్చే అలవాటు ఉండటంతో ఈసారి కూడా అలాగే వస్తాడని కుటుంబ సభ్యులు భావించారు. అయితే రోజులు గడు స్తున్నా అతను తిరిగి రాకపోవడంతో పాటు, అతని మొబైల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళన చెందిన తండ్రి ఫయాజ్ చుట్టు పక్కల గ్రామాలు, బంధువుల ఇళ్లలో వెతికారు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీ సులు అదృశ్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధికి సహకరించండి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాంచందర్



**ప్రజాపక్షం/– ఎడపల్లి:** నిజా మాబాద్ జిల్లా ఎడపల్లి గ్రామ సర్పంచ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కంద గట్ల రాంచందర్ నేతృత్వంలో పలువురు నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహా దారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని హైదరాబాద్‌లోని నివాసంలో కలిసి ఎడ పల్లి గ్రామ అభివృద్ధి పనుల గురించి చర్చిం చారు. ఎడపల్లి గ్రామ అభివృద్ధికి సహకరిం చాలని సర్పంచ్ కోరగా ఎమ్మెల్యే సానుకూ లంగా స్పందించినట్లు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ వెంట గ్రామ కార్యదర్శి నాగరాజు గౌడ్, నాయకులు శ్రీనివాస్, నాయిని లక్ష్మణ్ గౌడ్, శివ చైతన్య, కంజరి అభినవ్, బత్తుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణే లక్ష్యం

### కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం / నస్పూర్ :** ఆరోగ్య తెలం గాణ లక్ష్యంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ మారథాన్‌ఫిజికల్ లిటరసి కార్యక్రమం నిర్వహించారు. ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠ శాల, జిల్లా క్రీడాధికార సంస్థ మైదానం వరకు చేపట్టిన ఈ రన్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర, దేశ అభివృద్ధిలో యువత అత్యంత కీలకమని, అభి వృద్ధి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరు వ్యాయామం, యోగాలను దైనం దిన జీవితంలో భాగంగా చేసుకోవాలని కలె క్టర్ సూచించారు. మాదక ద్రవ్యాలు, మద్యం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని యువత వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత తెలంగాణగా మార్చేందుకు సమిష్టిగా కృషి చేయాలన్ని కోరారు. నో టు డ్రగ్స్ ఎస్ టు ఎక్సర్సైజ్ నినాదంతో ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని తెలి పారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వ, మానసిక ఆందోళ నల నుంచి బయటపడవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, గుడిపేట 13వ పటాలము కమాండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, ఏసిపి ప్రకాష్, అధికారులు, యువతీ యువకులు, క్రీడా కారులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ వద్ద నిలుస్తున్న మురుగునీరు

### పట్టించుకోని పంచాయతీ సిబ్బంది



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాద్ కాలనీ 11వ వార్డు ప్రజలు ప్రస్తుతం కలుషిత నీటితో ఇబ్బందులు పడుతున్నామని, ప్రజల దాహార్తిని తీర్చాల్సిన వాటర్ ట్యాంక్ పరిసరాలు ఇప్పుడు వ్యాధులకు నిల యంగా మారాయని స్థానికులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాగునీరు మురుగుమయం అవుతోందని వారు మండిపడుతున్నారు. కాలనీ లోని వాటర్ ట్యాంక్ కింద ఉన్న మ్యాన్‌హోల్ చుట్టు మురుగునీరు కుంటలా పేరుకుపోయింది. పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేసే క్రమంలో బయట నిల్వ ఉన్న మురికినీరు తిరిగి మ్యాన్ హోల్‌ద్వారా ప్రధాన పైప్‌లైన్‌లోకి ప్రవేశిస్తుందని, దీనివల్ల ఇళ్లకు సరఫరా అయ్యే నీరు దుర్వాసన వస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ కలుషిత నీటిని తాగడం వల్ల కలరా, టైఫాయిడ్ వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నీటి ట్యాంక్ వద్ద ఎప్పుడూ మురుగు నీరు నిల్వ ఉండటంతో ఆ ప్రాంత పందులకు, వీధి కుక్కలకు ఆవాసంగా మారిందని, జంతువులు ఆ మురికి నీటిలోనే స్నానాలు చేస్తూ ఉండటం, ఇతర వ్యర్థాలు వచ్చి చేరడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైందని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బందికి పారి శుధ్య నిర్వహణపై శ్రద్ధ లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. తాము తాగునీరు పందులు తిరిగే మురుగుతో నిండిపో తుంది. ఎన్నోసార్లు విన్నవించినా పంచాయతీ అధికారులు స్పందిం చడం లేదని, వెంటనే మ్యాన్ హోల్‌ను పైకి లేపి, అక్కడ మురుగు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలని నయాబాద్ కాలనీ వాసులు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ప్రజా ప్రతిని ధులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, తగిన చర్యలు తీసుకో వాలని 11వ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మన అపూర్వ కలయిక కార్యక్రమం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామం లో చార్వాక హై స్కూల్ 2001–2010 బాల్య మిత్రుల బ్యాచ్ (గెట్ టుగెదర్) మన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక రీ యూనియన్ 2026 కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు. చాలా సంవత్సరాల తర్వాత కలుసుకున్న అధ్యాపకులు విద్యా ర్థిని విద్యార్థులు వారి ఆటపాటలు, ఉపన్యా సాలు ఆనాటి గుర్తులను సంఘటనలను గుర్తు చేసుకొని ఉద్వేగభరితులు అయ్యా రు.ఈ కార్యక్రమంలో చార్వాక హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నోముల రాజిరెడ్డి, అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేపటి నుంచి జిలుగు విత్తనాల పంపిణీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండ లంలోని రైతులు రేపటి నుంచి వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై జిలుగు విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు ఎఓ సిద్ధి రామేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. వానా కాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట ఎరువుల సాగుపై రైతులు దృష్టి సారించా లని ఆయన కోరారు. ఒక జిలుగు విత్తనాల బస్తా బరువు 30కిలోలు ఉంటుందని, దీని అసలు ధర 4,905రూపా యలు కాగా, ప్రభుత్వం 50శాతం రాయితీ అందిస్తుం దని, రైతులు సబ్సిడీ పోను కేవలం రూ. 2,452.50పై సలు చెల్లించి విత్తన బస్తాను పొందవచ్చన్నారు. రైతులకు వారి భూమి విస్తీర్ణం ఆధారంగా విత్తనాలను కేటాయిం చడం జరుగుతుందని, రెండున్నర ఎకరాల వరకు ఉన్న వారికి ఒక బస్తా, ఐదు ఎకరాలు అంతకంటే ఎక్కువ ఉన్న వారికి గరిష్టంగా రెండు బస్తాలు మాత్రమే పంపిణీ చేస్తార న్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు వారి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, రైతు మొబైల్ నంబర్ పత్రాలతో ఎడపల్లి మండల సహకార సంఘం కార్యాల యంలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని ఎడపల్లి మండల పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :** మండలంలోని వేంపల్లి గ్రామపంచాయతీలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ లబ్ధిదారులకు సూచించారు. సోమవారం ఆయన పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలో కొనసాగుతున్న ఇళ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని చెప్పారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ, అవసరమైన సౌకర్యాలతో ఇళ్లను పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. ప్రభుత్వం పేదల గృహ కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి పిఆర్‌ఓగా టి. రాజ్ కుమార్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** కేంద్ర సామాజిక న్యాయం & సాధికారత శాఖ కేంద్ర మంత్రివర్యులు రాందాస్ అత్వలే తెలుగు రాష్ట్రాల పిఆర్‌ఓగా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లికి చెందిన టి రాజ్ కుమార్ నియామకమయ్యారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వలె ఆదేశాల మేరకు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఇంచార్జి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ టి.రాజ్ కుమార్ ను పి ఆర్ ఓ (ప్రజా సంబంధాల అధికారి) గా నియమించి నియామక పత్రాలు అందజేశారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండుతున్న వేసవి ఎండలను లెక్కచేయకుండా గ్రామ అభివృద్ధి పనుల్లో పాల్గొంటున్న ఉపాధి హామీ కార్మికులకు ఉపశమనం కలిగించేందుకు లింగాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సోమవారం ఉపాధి హామీ పనిస్థలంలో గ్రామ సర్పంచ్ కాసెట్టి వీరేశం కార్మికులకు స్వయంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాసెట్టి వీరేశం మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి కూలీలు వడదెబ్బ బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవికాలంలో శరీరానికి తగినంత ద్రవపదార్థాలు అందకపోతే అలసట, నీరసం కలుగుతుందని, అందుకే కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పని వేళల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఉపసర్పంచ్ గజ్జి రమ తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఇందూరుకు సిఎం పంగనామాలు

### జిల్లా అభివృద్ధి నిధులకై ఉద్యమిస్తాం
### మోదీకి రేవంత్‌కు లింక్ ఉందేమోనంటూ ఎంపి సంచలన వ్యాఖ్యలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సిఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతూ ఇందూరుకు సిఎం పంగనామాలు పెడుతుండని జిల్లాను ఘోరంగా మోసం చేస్తున్నారని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. మోదీకి రేవంత్‌రెడ్డికి లింక్ ఉందేమోనంటూ ఎంపీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారితో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇందూరుకు ఔటర్ రింగ్ రోడ్డు ఇస్తానన్న మాటను సిఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా మరిచిపోయారన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ రాజకీయంగా అణగదొక్కేందుకే సిఎం జిల్లాకు నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపిస్తున్నారన్నారు. బుల్లెట్ రైల్ కారిడార్ విషయంలోనూ అబద్ధాలు చెబుతున్నారని, జిల్లాలో కాంగ్రెస్ నేతలు ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. గతంలో ఇలాగే మాయమాటలు చెప్పిన కెసిఆర్‌ను ప్రజలు ఫామ్ హౌస్‌కు పరిమితం చేశారని రేవంత్‌రెడ్డి పగటి కలలు కనడం మానుకోవాలని హితవు పలికారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కాంగ్రెస్ హయాంలో పూర్తి కావని అరవింద్ స్పష్టం చేశారు. రూ.163 కోట్ల విలువైన ఈ పనులకు గాను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో గాను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో కేవలం రూ. 10 కోట్లు మాత్రమేనివ్వటం ఇందూరుపై సిఎంకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఇప్పటివరకు కేవలం 25 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం నిధులకై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని 2029 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఘోర పరాజయం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, కార్పోరేటర్లు స్రవంతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీతో చెరువు పూడికతీత ప్రారంభం



**ప్రజాపక్షం / కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఏజెన్సీ గ్రామ పంచాయితీ పరిధిలోని నాయకపు గూడా చెరువు పూడికతీత పనులను ఉపాధి హామీ పథకం ద్వారా సోమవారం సర్పంచ్ శిడం రాందాస్ ప్రారంభించారు. ముందుగా చెరువు కట్టపై మైసమ్మ తల్లికి భూమి పూజ నిర్వహించి ఈ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు చెరువు పునరుద్ధరణ ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. చెరువు ఆయకట్టు రైతులకు సాగునీటి కొరత తీరడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. పనులను పరిశీలించిన ఆయన కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు నిర్వహించాలని, పని ప్రదేశంలో కూలీలకు నీడ కోసం టెంట్, మంచినీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు సభ్యుడు ఎనగందుల సతీష్, 14వ వార్డు సభ్యుడు ఆత్రం మహేష్, ఆదివాసి నాయకపోడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, కొమరం జనార్ధన్, ఆత్రం జాంగు, సామ రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు గేడం శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# బంగారం కొనవద్దని మోదీ పిలుపు వెనుక పెద్ద కుట్ర

### ఆప్ నేతలు




**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలను బంగారం, వెండి కొనవద్దు అని పిలుపునివ్వడం వెనుక సామాన్య మధ్య తరగతి ప్రజల ఆర్థిక భద్రతను దెబ్బతీసే పెద్ద కుట్ర దాగి ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ తీవ్రంగా విమర్శించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో సామాన్యుడికి బంగారం కేవలం ఆభరణం మాత్రమే కాదని, ఆపత్కాలంలో ఆదుకునే అతిపెద్ద ఆర్థిక రక్షణ అని గుర్తు చేశారు. ప్రజల పొదుపు హక్కుపై ఆంక్షలు విధించడం లీగల్‌గా సామాజికంగా అన్యాయమన్నారు. బ్యాంకులకు వేల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన నీరవ్‌మోదీ లాంటి ఆర్థిక నేరగాళ్ల నుండి బకాయలు వసూలు చేయడంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. సామాన్యుడు లోన్ కట్టకపోతే ఇళ్ళను జప్తు చేసి బ్యాంకులు, మోదీకి ఆప్తులైన అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల లక్షల కోట్ల రూపాయల మొండి బకాయలను ఎన్.పి.ఎ. ఎందుకు రద్దు చేశాయని నిలదీశారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ దొంగలకు దేశ సంపదను దోచిపెడుతూ, సామాన్యుల హక్కులను కాలరాసి మోదీ ప్రభుత్వ ద్వంద్వ నీతిని ఆప్ తీవ్రంగా ఖండిస్తోందని, ప్రజల రక్షణ కోసం పోరాడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆప్ నిర్మల్ జిల్లా నాయకులు బైండ్ల శ్రీనివాస్, సి.హెచ్. వినోద్ కుమార్, అబ్దుల్ సాదిక్, వసంతరావు, మెరుగు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# గోవధ నిషేధం కఠినంగా అమలు

### నిర్మల్ జిల్లా ఎస్‌పి డా.జి.జానకీ షర్మిల

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** గోవధ నిషేధానికి నిర్మల్ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, దాని కొరకు 24/7 జిల్లా వ్యాప్తంగా 14 చెక్ పోస్టులను నడపడం జరుగుతుందని తెలియజేశారు. సోషల్ మీడియాలో నిర్ధారణ లేకుండా అసత్య ప్రచారాలు చేయడం, ప్రజల్లో అపోహలు సృష్టించడం చట్ట విరుద్ధమని నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకీ షర్మిల తెలిపారు. ఇటీవల కొందరు వ్యక్తులు ఎద్దులను, గోవులు అని తప్పుడు ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు షేర్ చేస్తున్నారు. దీని వలన చాలా అలజడి నెలకొంటుంది. ఇలాంటి అసత్య ప్రచారాల వల్ల సామాజిక శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా గోవుల అక్రమ రవాణా జరుగుతోందని అనుమానం కలిగితే లేదా ఆవులు తరలిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. గోవులను సంరక్షించే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు అని, అదే సమయంలో అసత్య ప్రచారాలు చేసే సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డా.జి.జానకీ షర్మిల హెచ్చరించారు.

## ఆశ వర్కర్ల హామీలు వెంటనే అమలు చేయాలి

### ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



**ప్రజాపక్షం / భైంసా :** భైంసా పట్టణంలోని ముథోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ నివాసంలో ఆశా వర్కర్లు తమ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ.పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, ఆశా వర్కర్లు, గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారికి వేతనాల పెంపుతో పాటు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 20న జిల్లా స్థాయి అండర్ – 19 క్రికెటర్ల ఎంపికలు

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన నిర్మల్ జిల్లా స్థాయి అండర్ 19 క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ కోచ్ రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ పట్టణంలోని గండి రామన్న సాయిబాబా ఆలయ సమీపంలో ఉన్న క్రికెట్ శిక్షణ కేంద్రంలో ఆ రోజు ఉదయం 8 గంటల నుండి ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఎంపికలో పాల్గొనదలచుకున్న క్రీడాకారులు 1 జనవరి 2007 వ సంవత్సరం లేదా ఆ తర్వాత జన్మించి ఉండాలని స్పష్టం చేశారు. అర్హత గల ఆటగాళ్ళు తమ వెంట ఆధార్‌కార్డు, తెల్లని జెర్సీ (వైట్‌డ్రెస్) మరియు సొంత క్రికెట్ కిట్‌తో నిర్ణీత సమయానికి ఎంపిక కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఈ ట్రయల్స్‌కు సంబంధించిన ఇతర పూర్తి వివరాల కోసం జిల్లా కోచ్ రామారాజును 9912939724 మొబైల్ నెంబర్‌లో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రతిభావంతులైన యువ క్రికెటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర కల్లుగీతా పారిశ్రామిక సహకార సంస్థ కార్పోరేషన్ చైర్మెన్‌గా నూతనంగా నియమితులైన మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్‌ను కాంగ్రెస్‌పార్టీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. గీత కార్మికుల సంక్షేమానికి కల్లుగీత పారిశ్రామిక రంగానికి చంద్రశేఖర్‌గౌడ్ మరింత సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. చంద్రశేఖర్ గౌడ్ ను సన్మానించిన వారిలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, నిర్మల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆమెడ శ్రీధర్, ఎన్నారై సెల్ స్టేట్ కమిటీ మెంటర్ స్వదేశ్ పరికిపండ్ల , జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రాకేష్, స్వర్ణ ప్రాజెక్ట్ మాజీ చైర్మెన్ ఒలాతిరి నారాయణరెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఎస్టీ సెల్ అద్యక్షుడు అంబాజీ రాథోడ్, సతీష్ వర్మ పట్టణ కాంగ్రెస్ నాయులు ఆకుల నర్సయ్య, ఫజల్ నాస్మీ సంతోష్ తదితరులు న్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** మల్లాపూర్ తాహసిల్దారుగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన రామచందర్ ను మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. పాల్గొన్న వారిలో సిర్పూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య,నాయకులు పెంట శ్రీనివాస్ నాగార్జున రెడ్డి,నత్తి రాము,నర్సారెడ్డి, శ్రీధర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# బక్రీద్‌కు పకడ్బందీ ఏర్పాటు చేయాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా

విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

సమన్వయ సమావేశంలో పాల్గొన్న ఎస్.పి. జానకీ షర్మిల



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** బక్రీద్ పండుగను జిల్లా వ్యాప్తంగా ముస్లీం సోదరులు ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్డందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బక్రీద్ పండుగ ఏర్పాట్లపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఈద్గాలు , మసీదుల వద్ద ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రార్థనా స్థలాల్లో తాగునీటి సౌకర్యం తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పండుగ నేపథ్యంలో పురపాలక, గ్రామ పంచాయతీ అధికారుల ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆధేవించారు. ఈద్గాల పరిసరాల్లో పరిశుభ్ర వాతావరణం కల్పించాలని సూచించారు. అలాగే ప్రార్థనల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ప్రజలు అన్ని పండుగలను పరస్పర సహకారం, సామరస్యంతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ జానకీ షర్మిల మాట్లాడుతూ, బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ తరపున తగిన బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, బి.వెంకటేశ్వర్లు, కిషోర్‌కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అడిషనల్ ఎస్పీ సాయికిరణ్, డి.ఎస్పీ శ్రీనివాస్, భైంసా మున్సిపల్ చైర్మెన్ దత్తాత్రి, నిర్మల్, భైంసా మున్సిపల్ వైస్ చైర్మెన్లు అప్పాల గణేష్ చక్రవర్తి, బిబి కుతిజ సిద్దికి, వివిద శాఖల అధికారులు, హిందూ , ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

## జూన్ మొదటి వారంలో దేశవ్యాప్త రైతు ఆందోళనలు

ఎఐయుకెఎస్ నాయకుల వెల్లడి




**ప్రజాపక్షం/ఎడపల్లిః** రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జూన్ మొదటి వారంలో దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహించనున్నట్లు అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ నాయకుడు గుమ్ముల గంగాధర్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఏఐయుకేఎస్ ప్రథమ జాతీయ మహాసభలు అత్యంత విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ చర్చల్లో సంఘం నిబందనావళిని, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకున్నట్లు వివరించారు. రైతుల సంక్షేమం కోసం మహా సభ పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచిందని గంగాధర్ పేర్కొన్నారు. రైతుల పాత రుణాలన్నింటిని తక్షణమే రద్దు చేయాలని, వ్యవసాయం కోసం రైతులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని, సమగ్ర ఖర్చుల ప్రాతిపాదికన కనీస మద్దతు ధరను నిర్ణయించి, దానికి చట్టబద్ధమైన గ్యారంటీ కల్పించాలని, పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని, వచ్చే ఖరీప్ సీజన్ దృష్ట్యా రైతులకు కల్తీ లేని విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సబ్సిడీ లేదా ఉచితంగా అందించాలనే మహా సభలో ఆమోదించిన కీలక తీర్మానాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకై జూన్ మొదటి వారంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మహాసభ పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. ఈ ఆందోళనల్లో రైతులు, రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయులు కాశ రవి, కొంద్ర భూమయ్య, టి.అనిల్, ఎన్.దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్‌సెట్ ఫలితాల్లో నిర్మల్ ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం




**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఎప్‌సెట్ ఫలితాల్లో నిర్మల్ పట్టణంలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి, విశిష్ట ర్యాంకులతో ఘన విజయం సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ, మరియు ఇంజనీరింగ్ విభాగాల్లో విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు కైవసం చేసుకొని సంస్థ కీర్తిని చాటారు. రాష్ట్ర స్థాయిలో అల్ఫోర్స్ విద్యార్థులు సాధించిన ఉత్తమ ర్యాంకుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. నబీలా తహ్రీమ్ 2610వ ర్యాంక్, మహావీష్ నీరా 3149వ ర్యాంక్, వి. అఖిల్ 5410వ ర్యాంక్. ఎం.కృష్ణవేణి 5971వ ర్యాంక్, సమా ఫిర్దోస్ 7137వ ర్యాంక్, ఏ స్ఫూర్తి 7422 వ ర్యాంక్, కె. త్రిపుర 8816వ ర్యాంక్, టి. అక్షర 9059వ ర్యాంక్, అయేషా, సిద్దికా 9092వ ర్యాంక్, డి. మనోగ్న 9105వ ర్యాంక్, ఎస్. కీర్తన 9351వ ర్యాంక్, జోహా ఫాతిమా 9593వ ర్యాంక్, ఎస్. సారిక 9670వ ర్యాంక్‌సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.

**ఆల్ఫోర్స్ చైర్మెన్ హర్షం:** ఈ ఘన విజయం సాధించిన సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రణాళికాబద్ధమైన బోధన, విద్యార్థుల కఠోర శ్రమ, అలాగే వారి విజయానికి వెన్నంటి ఉండి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, విద్యార్థుల తల్లి దండ్రులను ఆయన ఈ సందర్భంగా అభినందిస్తూ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## డిమాండ్ ఉన్న వరి రకాలను సాగు చేయాలి

శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్.శ్వేత



**ప్రజాపక్షం/ఎడపల్లిః** వ్యవసాయంలో లాభదాయకత పెరగడానికి కేవలం అధిక దిగుబడి మాత్రమే కాకుండా, మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న పంట రకాలను ఎంపిక చేసుకోవడం ఎంతో ముఖ్యమని వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న శాస్త్రవేత్తలు రైతు ముంగిట్లోకి కార్యక్రమం సోమవారం ఎడపల్లి మండలం ఠానాకలాన్ గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్.శ్వేత, ఎడపల్లి మండల వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్ మాట్లాడుతూ.. వరి సాగులో రైతులు స్థానిక, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఎక్కువ కొనుగోళ్లు జరిగే రకాలను ఎంచుకోవాలని సూచించారు. దీని వల్ల పంటకు మెరుగైన ధరలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ వారు సిఫార్సు చేసిన రకాలనే ఎంపిక చేయాలని, నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు. మార్కెట్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని సాగు చేయడం ద్వారానే రైతులు లాభదాయకమైన వ్యవసాయం చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ శ్రీహరి, ఠానాకలాన్ సర్పంచ్ డి.అలేఖ్య శ్రీనివాస్, స్థానిక రైతులు శ్రీనివాస్ రెడ్డి, బి.చిన్నారెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్, రైతులు పాల్గొన్నారు.

## కల్లాల నుండి ధాన్యం బస్తాల చోరీ



**ప్రజాపక్షం/భీమ్‌గల్ః** తూకం వేసేందుకు కల్లాల్లో సిద్ధం చేసి ఉంచిన ధాన్యం బస్తాలను దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన భీమ్‌గల్ మండలం సంతోష్‌నగర్‌లో జరిగింది. బాధితరైతు పాల్త్యా శివ తెలిపిన వివరాల ప్రకారం తన వ్యవసాయ పొలంలో తూకం వేసేందుకు వడ్ల సంచులను సిద్ధం చేసి ఉంచారు. సుమారు 254 బస్తాల ధాన్యం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించేందుకు సిద్ధం చేసి ఉంచాడు. సిద్ధం చేసి 45 రోజులు అవుతున్నా కాంటా చేసేందుకు సొసైటీ అధికారులు ముందుకు రావ టం లేదన్నారు. సిద్ధం చేసి ఉంచిన ధాన్యం బ స్తాలు 254 లో నుంచి 22 బస్తాలు దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. ఈనెల 17 వరకు బస్తాలు ఉన్నాయని సోమవారం ఉద యం వెళ్లి చూసేసరికి 22 బస్తాలు ఎత్తుకెళ్లారని వాపోయాడు. సొసైటీ అధికారులు సరైన సమయంలో తూకం వేస్తే బస్తాలు పోయేవి కావని, బస్తాలు పోయేందుకు సొసైటీ ని ర్లక్ష్యం కారణమని ఆరోపించారు. దొంగతనం విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం వద్ద భక్తులపై ధరల బాదుడు

**ప్రజాపక్షం/ఎడపల్లిః** పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుందామని వచ్చిన భక్తులకు నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం వద్ద చేదు అనుభవం ఎదురైంది. అమావాస్య శనివారం కావడంలో ఎడపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అష్టముఖి కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించేందుకు సుమారు 20వేల మందికి పైగా భక్తులు తరలివచ్చారు. అయితే ఇదే అదునుగా భావించిన కొందరు వ్యాపారులు, కాంట్రాక్టర్లు భక్తులను నిలువునా దోచుకున్నారు. ఆలయ ప్రాంగణంలో పూజా సామాగ్రి ప్రసాదాల విక్రయానికి, వాహనాల పార్కింగ్ కు సంబంధించి దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం ధరలను నిర్ణయించినప్పటికీ వేలం దక్కించుకున్న వ్యాపారస్తులు వాటిని గాలికొదిలేశారు. రూ. 30లకు విక్రయించాల్సిన కొబ్బరి కాయ, పసుపు, కుంకుమ ప్యాకెట్‌ను రూ. 40కి విక్రయించారు. కోనేరు ప్రదక్షిణలో అత్యంత ముఖ్యమైన నవధాన్యాల ప్యాకెట్ ధర రూ. పది ఉండగా, ఏకంగా రూ. 30కి పెంచి భక్తుల జేబులకు చిల్లు పెట్టారు. రూ. 15కి అందచేయాల్సిన లడ్డూ ప్రసాదాన్ని రూ. 20 కి విక్రయించడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనాల పార్కింగ్ వద్ద కూడా కాంట్రాక్టర్ల ఆగడాలు మితిమీరాయి. కార్లకు రూ. 50, బైకులకు రూ . 20 వసూలు చేశారని భక్తులు ఆరోపించారు. ఇంత జరుగుతున్న దేవాదాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆలయం వద్ద అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. ఈ విషయమై ఆలయ ఈఓ వేణు ను వివరణ కొరగా నవధాన్యాలు అధిక ధరలకు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, సదరు కాంట్రాక్టర్‌ను పిలిచి హెచ్చరించామని పార్కింగ్ ధరల విషయంలో తమకు ఫిర్యాదులు రాలేదని ఆలయ ఈఓ వేణు తెలిపారు. వ్యాపారాస్తుల దోపిడిపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రజావాణికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 150 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్‌కుమార్, దిలీప్‌కుమార్, డీఆర్‌ఓ గీత, డీఆర్‌డీఓ సాయన్న, జడ్పీ సీఈఓ సాయగౌడ్, డీపీఓ శ్రీనివాస్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కాగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 22న నిర్వహించనున్న జిల్లాస్థాయి కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజాపాలన సభలను విజయవంతంగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని అట్టహాసంగా జరిగేలా పరస్పర సమన్వయంతో ప్రణాళికాబద్ధం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.